ఘనంగా మల్లన్నస్వామి కల్యాణం

నారాయణఖేడ్, జనవరి 1 : మండలంలోని నమ్లిమెట్‌లో సోమవారం మల్లన్నస్వామి కల్యాణం ఘనంగా జరిగింది. కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం తొలి రోజు మల్లన్నస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండే విధంగా దీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆయన వెంట లక్ష్మారెడ్డి, శివకుమార్, భాగయ్య, అశోక్ ఉన్నారు.

మల్లన్నస్వామిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఘనంగా రాములోరి అక్షింతల శోభాయాత్ర

న్యాల్‌కల్, జనవరి 1: అయోధ్య నుంచి వచ్చిన రాములోరి అక్షింతల శోభాయాత్ర సోమవారం మండలంలోని హద్నూర్ గ్రామంలోని హనుమాన్ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయం నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భజన కీర్తనాలతో ఊరేగింపు చేపట్టారు. అనంతరం అక్షింతలను మండలంలోని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి అయోధ్య రామయ్య అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని హిందువాహినీ, భజరంగ్‌దళ్, బీజేపీ, విశ్వ హిందూ పరిషత్ నాయకులు రాజ్‌కుమార్, శ్రీధర్‌రావు, ఈరన్న అశోక్‌కుమార్, నర్సింహారెడ్డి, గుండన్న, శ్రీశైలం, రాచన్న, మహేశ్, అంజిరెడ్డి, శివమూర్తిస్వామి, విశ్వనాథం పాల్గొన్నారు.

గ్రామాల్లో వికసిత భారత్

కోహీర్, జనవరి1: కోహీర్, కవేలి, కొత్తూర్(డి) గ్రామాల్లో సోమవారం వికసిత భారత్ సంకల్పయాత్రను నిర్వహించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల ఆవరణలో వికసిత భారత్ సంకల్పయాత్రకు సంబంధించి ప్రజలకు వివరించారు. నిరుపేదల సంక్షేమానికి కేంద్రప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రత్యేక వాహనానికి ఏర్పాటు చేసిన తెరపై ప్రదర్శించారు. నిరుపేదల కోసం చేపట్టిన ఉజ్వలగ్యాస్, ఆహార భద్రత అన్నయోజన, జల్‌యోజన, ఆవాస్‌యోజన, ఆయూష్మాన్ భారత్, తదితర పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో రఘు, మండల వైద్యాధికారి నవీన్‌కుమార్, ఎంపీహెచ్‌ఎస్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి, కార్యదర్శులు ప్రశాంత్, లక్ష్మణాచారి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కవేలిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మ్యాక్‌సాసైటీలో అయ్యప్ప పడిపూజ

రామచంద్రాపురం, జనవరి 1: భారతీనగర్ డివిజన్‌లోని మ్యాక్ సొ సైటీ కాలనీలో అయ్యప్పస్వామి మహా పడిపూజ ఘనంగా జరిగింది. ఈఎస్ఐ సన్నిధానం స్వాముల ఆధ్వర్యంలో గురుస్వాములు ఉమామహేశ్వర్, రామకృష్ణ నేతృత్వంలో నిర్వహించిన పడిపూజకు అయ్యప్పస్వాములతో పాటు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామివారి నామస్మరణలతో కాలనీ మార్మోగింది. పడిపూజలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆదర్శ్‌రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఆదర్శ్‌రెడ్డి, కాలనీవాసులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

బొల్లారం, జనవరి 1: బొల్లారం మున్సిపాలిటీలోని నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీనగర్‌లోని న్యూ బేతేస్థగ్రేస్ మినిస్ట్రీస్ చర్చి ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చర్చి ఫాదర్‌తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చిన్నారులతో కలిసి 2024 నూతన సంవత్సర కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణామయుడి దయతో కొత్త సంవత్సరంలో అంతా మంచే జరుగాలని, ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరారు. 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. చర్చి నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, చర్చి ఫాదర్, యువత నాయకులు ప్రవీణ్ రెడ్డి, క్రైస్తవులు పాల్గొన్నారు.

ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

2024 నూతన సంవత్సరంలో బొల్లారం మున్సిపల్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ..చైర్‌పర్సన్ రోజారాణి, వైస్ చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, కమిషనర్ సంగారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, బీఆర్‌టీయు నాయకులు వరప్రసాద్‌రెడ్డి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రామచంద్రాపురం : ఎమ్మెల్యే గూడెంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్సీపురం బీఆర్ఎస్ నాయకులు

కిటకిటలాడిన వీరభద్రస్వామి ఆలయం

గుమ్మడిదల, జనవరి 1: జిల్లాలోని సుప్రసిద్ధ శైవక్షేత్రమైన బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. సోమవారం నూతన సంవత్సరం కావడంతో భక్తులు తండోపతండాలు తరలివచ్చారు. దీంతో భక్తులకు స్వామి వారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. వందల సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తులకు దేవాదాయశాఖ ఈవో శశిధర్‌గుప్తా, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రవీంద్రమూర్తి, సోమయ్యల పర్యవేక్షణలో అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అందోల్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలను సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఇండ్ల ఎదుట ముగ్గులు వేసి రంగులతో అందంగా అలంకరించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గుమ్మడిదల : వీరభద్రస్వామి ఆలయంలో స్వామివారికి దర్శనం కోసం బారులు దీరిన భక్తులు

బొల్లారం : నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి

బొల్లారం : నూతన సంవత్సరం సందర్భంగా ముంగిళ్లలో ముగ్గు వేస్తున్న మహిళ

గణేశ్‌గడ్డ ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

పటాన్ చెరు, జనవరి 1: ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు మండలంలోని రుద్రారం గణేశ్ గడ్డ సిద్ధివినాయక ఆలయాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జీఎంఆర్‌ను ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు, ఎంపీటీసీ రాజు, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, పాల్గొన్నారు.

సిద్ధిగణపతికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

శ్రీరాముడి అక్షింతల శోభాయాత్ర

గుమ్మడిదలు/జిన్నారం, జనవరి1: అయోధ్య రామజన్మభూమి నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతల కలశాల శోభాయాత్ర మూడు గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు. సోమవారం జిన్నారం మండలంలోని ఊట్ల, దాదిగూడ, మంగంపేట గ్రామాల్లో అయోధ్య సీతారాముడి ఆలయం నుంచి వచ్చిన అక్షింతల కలశాల శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. కాషాయజెండాలతో అక్షింతల కలశాలను గ్రామాల పురవీధుల మీదుగా ఊరేగించారు.

శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం

పటాన్‌చెరు, జనవరి 1: అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీరామ మందిర ప్రతిష్ట కార్యక్రమం జనవరి 22న జరుగుతున్నది.

ఈ సందర్భంగా పటాన్‌చెరులో రామభక్తులు శోభాయాత్రను నిర్వహించారు. శాంతినగర్ కాలనీలోని హనుమాన్ ఆలయం వద్దకు శోభాయాత్ర రాగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శో భాయాత్రను ఆహ్వానించి అక్షింతలు మోశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు అష్టల్ పాల్గొన్నారు.

అయోధ్యకు పంపుతున్న అంక్షింతలతో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

భారతీయ సంస్కృతిని పాటించాలి

కేంద్ర సహాయ మంత్రి భగవంత్ కుభా

ఝరాసంగం, జనవరి 1: శ్రీరామ మందిరం ప్రారంభం కోసం భారతీయులతో పాటు ప్రపంచమంతా ఎదురుచూస్తున్నదని, ఈ నెల 22న ప్రతి ఇంట్లో జ్యోతి వెలిగించాలని కేంద్ర ఎరువుల, రసాయనాల ఉత్పాదక సహాయశాఖ మంత్రి భగవంత్ కుభా అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలోని సంగమేశ్వర ఆలయాన్ని, బర్దీపూర్ దత్త క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. సంగమేశ్వరస్వామి, బర్దీపూర్ జ్యోతిర్లింగాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బర్దీపూర్ దత్త గిరి క్షేత్రంలో ఆయన మాట్లాడుతూ 110కోట్ల భారతీయుల కల స్వప్నం సహకారమైందన్నారు. ఈ నెల 22న అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభోత్సవ రోజును దీపావళి రోజులా ప్రతి ఇంట్లో శ్రీరామ జ్యోతిని వెలిగించాలని ఆయన పిలుపునిచ్చారు. కేతకీ ఆలయ అర్చకులు, కార్యనిర్వాణాహధికారి శశిధర్, బర్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి, సిద్ధేశ్వరస్వామి, పూలమాల శాలవతో సన్మానించారు.



కేతకీలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర సహాయ మంత్రి భగవత్ కుభా